www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 25 అక్టోబర్ 2023

5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

ఘనంగా జిన్నూరి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

నంగవరం సర్పంచ్, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు పుట్టిన రోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జెడ్‌పిటిసి సభ్యులు గెద్దం సంపదరావు, గొల్లవిల్లి సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ, ఎంపిటిసి సభ్యురాలు వంగా గిరిజ కుమారి, మాజీ సర్పంచ్ శీలం సూరిబాబు, వైసిపి నాయకులు పినిపే జయరాజు తదితరులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.



కేక్ కటింగ్ చేస్తున్న దృశ్యం

యథేచ్ఛగా నాటుసారా విక్రయాలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని గ్రామాలలో నాటు సారా ఏరులై పారుతోంది దీనిని నియంత్రించవలసిన అధికార యంత్రాంగ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో వీరి వ్యాపారం ముడి పువ్వులు ఆరు కాయలు అన్న చందాగా తయారయింది. వీరికి రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో జోరుగా సాగుతోంది. బొబ్బర్లంక, రాజవరం, పేరవరం, వెలిచేరు, ఆత్రేయపురం తదితర గ్రామాలలో చెంతనే ఉన్న గౌతమి వశిష్ఠ నదులు వెంబడి ఉన్న లంకల్లో



విక్రయానికి సిద్ధం చేసిన నాటు సారా(ఫైల్ ఫోటో)

నాటుసారా తయారీ జోరుగా సాగుతోంది. నాటుసారా పాన్ షాపుల్లో యథేచ్ఛగా అమ్మకాలు సాగుతున్నా పట్టించుకున్న వారి కరువయ్యారు. గతంలో ఎస్ఈబి శాఖ వారు తరచూ దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. సారా తయారీ చేయడానికి ఇసుకదిన్నెల్లో దాసి ఉంచిన బెల్లం వుటను ధ్వంసం చేసి నాటు సారా స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసేవారు. కానీ గత కొద్ది నెలలుగా దాడులు నిర్వహించిన దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు అధికారులు మాత్రం సారా రహిత గ్రామాలుగా తీర్చి దిద్దుతామని చెప్పుతున్న మాటలన్నీ కాగితాలకే పరిమితం అవుతున్నాయి. [illegible] బతుకులు చిన్నాభిన్నమవుతున్నాయి ఉన్నతాధికారులు స్పందించి సారా స్థావరాలపై దాడులు నిర్వహించి సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని పలువురు కోరుకుంటున్నారు

దాడులు నిర్వహిస్తున్నాం

నాటు సారాను శాశ్వతంగా నిర్మూలించేందుకు ఎప్పటికప్పుడు గోదావరి పరివాహక ప్రాంతాల్లో దాడులు నిర్వహిస్తున్నాం. బెల్లం ఊటను ధ్వంసం చేసి నాటు సారా తయారు చేసే వారిపై కేసు నమోదు చేస్తున్నాం. సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే మండలంలోని గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం

-మద్దాల శ్రీనివాస్ , ఎస్ఇబి సీఐ కొత్తపేట

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

యువత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలని ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా అంబేద్కర్ భవనంలో మాతా రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం ద్వితీయ వార్షికోత్సవాన్ని సంఘం అధ్యక్షురాలు పుణ్యమంతుల రజని అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాతా రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం రెండేళ్లపూర్తి చేసుకున్న సందర్భంగా అధ్యక్షులు, సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా ఎన్నో పలు సేవా కార్యక్రమాలు చేయాలని దానికి తగిన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అధ్యక్షురాలు రజనీ మాట్లాడుతూ సంఘ సభ్యుల సహకారంతో సంఘాన్ని ఇంతవరకు విజయవంతంగా నడిపించామని అన్నారు. సుమారు 550 మంది వద్దులు, అనాథలకు దుప్పట్లు, బ్రెడ్ లు అలాగే వికలాంగులకు ధన సహాయం చేశామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని సుమారు 300 మందికి ఆహార పొట్లాలు, వాటర్ ప్యాకెట్లు అందజేశామన్నారు. అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కిడ్నీ బాధితులకు ఆర్థిక సహాయం, ఉచిత కుట్టు మిషన్ శిక్షణలో భాగంగా సుమారు 75 మందికి ఉచితంగా కుట్టు మిషన్లు ఏర్పాటు చేశారు. ఇంకా పలువురు రాజకీయ నాయకులు, వివిధ దళిత సంఘాల నాయకులు, సామాజిక వేత్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని మాట్లాడుతూ ఈ మహిళా సంఘాన్ని వాడవాడలా విస్తరింప చేయడంలో రజని ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అనంతరం సంఘ సభ్యులచే మాతా రమాబాయి నాటిక, కోలాటాలను ప్రదర్శించారు. రజిని పోషించిన మాతా రమాబాయి పాత్ర ఆకట్టుకుంది. ఈ నాటికలో అంబేద్కర్ పాత్రధారి 'ప్రజాశక్తి' దినపత్రికను చదవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పుణ్యమంతుల రజిని, ఆమె భర్త అర్జున్ రావు ఈ సందర్భంగా సంఘ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, సమనస సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్, మాజీ ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు, కారెం వెంకటేశ్వరరావు, ఇసుకపట్ల రఘుబాబు, గడ్డం సురేష్ బాబు, పెయ్యల పరశురాముడు, కమిడి ప్రవీణ్ కుమార్, ఎల్లమెల్లి హారతి, పొనుగుమాటి నరసింహమూర్తి, వడ్డి నాగేశ్వరరావు, ముంగండ ఆశీర్వాదం, చింతా రామకృష్ణ, రేవు తిరుపతిరావు, ఉండ్రు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, పాల్గొన్న పలువురు నాయకులు



మాతా రమాబాయి నాటిక ప్రదర్శన

సమస్యల పరిష్కారానికి సహకరించాలి : ఎంఎల్ఎ చిట్టిబాబు

ప్రజాశక్తి-మామిడికుదురు

గ్రామాల్లో ప్రధాన సమస్యలు పరిష్కారంలో స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులు సహకరించాలని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు కోరారు. ఎంపిపి కుసుమ వనజకుమారి అధ్యక్షతన మంగళవారం మామిడికుదురు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ జగనన్న ఇళ్ల స్థలాలు వచ్చే నెలలో కేటాయించి కాలనీలలో మౌలిక వసతులు కల్పనపై దృష్టి సారిస్తామన్నారు. పాశర్లపూడి, మాకనపాలెం లలో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని విద్యుత్ బిల్లులు కట్టించుకుంటున్న శ్రద్ధ మౌలిక వసతులపై దష్టి సాధించడంలేదని ఎలక్ట్రికల్ ఎఇ తీరుపై ఎంపిటిసి సభ్యుడు అంకాని వీరాంజనేయులు ధ్వజమెత్తారు. స్టాంపు డ్యూటీ పంచాయతీలకు జమ కాకపోవడంతో నిధులేమితో ఏ పనులు చేయలేని నిసహాయ స్థితిలో ఉన్నామని సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు ఆడబాల తాతకాపు విన్నవించారు. గోగన్నమఠం, పెదపట్నంలంక రూట్లలో నిలిచిపోయిన ఆర్‌టిసి సర్వీసులు పునరుద్ధరిచాలని జెడ్‌పిటిసి సభ్యుడు అంజిబాబు ఆర్టిసి అధికారులకు విన్నవించారు. ప్రతి సమావేశానికి గైహజరవుతున్న అధికారులపై చర్యలు కాన రావడం లేదని ఎంపిటిసి సభ్యులు వాపోయారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పిల్లి శ్రీలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ ఎం.శరణ్య, పరిపాలనాధికారి కారుపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



మామిడికుదురు మండల పరిషత్ సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

పేదలకు చీరల పంపిణీ

మామిడికుదురు విజయదశమి పర్వదినం సందర్భంగా పి.గన్నవరం తాటికాయలవారిపాలెంలో కనకదుర్గమ్మ వారిని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు మంగళవారం దర్శనం చేసుకున్నారు. మాజీ ఎంపిటిసి సభ్యురాలు తాటికాయల దేవి, మధు దంపతులు సమకూర్చిన చీరలను 100 మంది పేద మహిళలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు తోలేటి బంగారునాయుడు, దొమ్మేటి దుర్గారావు, అడ్డగళ్ళ సాయిరాం, పెచ్చెట్టి రాంబాబు, బోయపాటి సాయి, కుడిపూడి రాము, తదితరులు పాల్గొన్నారు..

శెట్టిబలిజ సంఘం అధ్యక్షునిగా శ్యామ్‌ప్రసాద్ ఎన్నిక

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం శెట్టిబలిజ సంఘం అధ్యక్షునిగా శ్యామ్ ప్రసాద్ ఎన్నికయ్యారు. కె.గంగవరంలో శెట్టిబలిజ కమ్యూనిటీ భవనం నందు మంగళవారం జరిగిన సమావేశంలో మండల శెట్టిబలిజ సంఘం నూతన కమిటీని ఎన్నిక జరిగింది. గంగవరం గ్రామానికి చెందిన జుత్తుక శ్రీనివాస నాగేంద్రప్రసాద్(శ్యామ్ ప్రసాద్)ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పార్టీలకతీతంగా సంఘీయులనందర్నీ కలుపుకుని వెళతానని తెలిపారు. రామచంద్రపురం పట్టణ శెట్టిబలిజ అధ్యక్షుడు వీరన్న శెట్టి, కాజులూరు మండల శెట్టిబలిజ సంఘ అధ్యక్షుడు పెంకే విశ్వేశ్వరరావు, కోట శ్రీనివాసరావు, కాదా వీర వెంకటరమణ తదితరులు శ్యాం ప్రసాద్ ను అభినందించారు. కార్యక్రమానికి ఆయా గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.



శ్యామ్‌ప్రసాద్‌కు అభినందనలు తెలుపుతున్న దృశ్యం



ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్

చెముడులంకలో మిల్క్ డెయిరీ ప్రారంభం

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంకలో నూతనంగా నిర్మించబడుతున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా దూలం స్వాములు ఏర్పాటు చేసుకొన్న మిల్క్ అండ్ డెయిరీని వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమి విజయానికి ప్రతీక అని నూతన వ్యాపారం ప్రారంభించే వారంతా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మరింత మంది మరిన్ని వ్యాపార సంస్థలు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసుకుని స్వసక్తితో వృద్ధి చెందాలని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు దొండపాటి చంటి, అడబాల వీర్రాజు, మోటూరి సురేష్, దొండపాటి శ్రీను, తమ్మన హరి, బొర్రా వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-మండపేట

అర్తమూరుని సాయిబాబా ఆలయం పంచమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, ఉప సర్పంచ్, కమిటీ ఉపాధ్యక్షుడు కర్రి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి.భక్తులు అధికసంఖ్యలోపాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఆ కమిటీకి వాళ్లనే ఎక్కువ మంది సభ్యులుగా ఎన్నుకోవాలని డిమాండ్ చేస్తున్నారు సార్..!!!



ద్రాక్షారం మెయిన్ రోడ్డులో నేతాజీ విగ్రహం కనిపించకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఇదే

విగ్రహాలు మూసివేస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ మెయిన్ రోడ్ లోని జాతీయ నాయకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం ముసివేస్తూ పోలీసులు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ జాతీయ నాయకులు విగ్రహాలు మూసివేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించేందుకు ప్రయత్నించగా దానికి ద్రాక్షారామం పోలీసులు పంచాయతీ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఎస్ఐ బి.వినోద్ ఈనెల ఆఖరి వరకు తీయడం కుదరదని చెప్పడంతో సర్పంచ్ మనస్థాపన చెందారు. జాతీయ నాయకులు విగ్రహాలు మూసివేసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని గ్రామ పంచాయతీ బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ దానిని పోలీసులు ఉల్లంఘించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. మూడు రోజుల జంక్షన్లో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ జాతీయ నాయకులను విగ్రహాలను మూసివేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వెంటనే తొలగించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.


దీనిపై ద్రాక్షారం పోలీసులను వివరణ కోరగా.. తమకు పై అధికారుల నుంచి అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని వారోత్సవాలు ముగిసిన వెంటనే ఫ్లెక్సీలు తొలగిస్తామని వివరించారు.

వైసిపి బస్సుయాత్ర జయప్రదానికి పిలుపు

ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

ప్రజాశక్తి -ఆలమూరు

సిఎం జగన్ ఆదేశాల మేరకు వైసిపి బస్సు యాత్రను నవంబర్ 1నుంచి కొత్తపేట నియోజకవర్గ స్థాయిలో రాష్ట్రస్థాయి కమిటీల సహకారంతో నిర్వహించబోతున్నారనిప్రభుత్వ విప్, కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన సోమవారం ఆలమూరులో స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంపై మండల వైసిపి శ్రేణులతో అవగాహనా సదస్సు నిర్వహించారు. ముందుగా ఎంఎల్ఎ చిర్ల మాట్లాడుతూ ఈ బస్సు యాత్ర ద్వారా గ్రామీణ స్థాయిలో ఉన్న ప్రతి ఒక్క నాయకులు ప్రజల్లోకి వెళ్లాలని కోరారు. అలాగే ప్రభుత్వం గత 52 నెలలుగా ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ మ్యానిఫెస్టోలో 98 శాతం అమలు చేసిన హామీలను ప్రజలకు వివరించాలన్నారు. లబ్ధిదారులు అభివృద్ధిని చూసి మరొకసారి వైసిపి ప్రభుత్వానికి అవకాశం ఇచ్చే విధంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. పేదల పక్షాన నిలిచేది వైసిపి ప్రభుత్వమేనని, మళ్లీ వైసిపి అధికారంలోకి వస్తేనే పేదలు సంతోషంగా ఉంటారని అన్నారు. అనంతరం గ్రామీణ స్థాయిలో ఏర్పాటుచేసిన కమిటీ సభ్యుల పేర్లను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



ఆలమూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

ఆత్రేయపురం ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ రాహుల్ గ్యాస్ ఉజ్వల పథకంలో మంజూరైన 373 గ్యాస్ కనెక్షన్లను ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందచేశారు.

ఈ సందర్భంగా కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ రాహుల్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ఆంధ్ర మరియు తెలంగాణాలో మొట్ట మొదటిసారిగా రావులపాలెం మండలం కేతరాజుపల్లి గ్రామాన్ని పొగరహిత తీర్చిదిద్దడంలో విశేష కృషి చేశారన్నారు.. దీని నిమిత్తం తూర్పు గోదావరి జిల్లాకలెక్టర్ ఉత్తమ గ్యాస్ ఏజెన్సీ అవార్డును (ప్రశంసా పత్రం) అందజేశారని అన్నారు. ఉజ్వల 1.0 పథకంలో భాగంగా జిల్లాలోని అత్యధిక కనెక్షన్లు 1250 రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు, కొత్తపేట మండలాల్లోని లబ్ధిదారులకు అందజేశారని అన్నారు. ప్రస్తుతం ఉజ్వల 2.0 పథకంలో భాగంగా కొత్తపేట నియోజకవర్గంలోని 4 మండలాల పరిధిలో లబ్ధిదారులకు కనెక్షన్లు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు, ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ప్రజలు, స్థానిక నాయకులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, రాహుల్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ అధినేత కె.వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పసలపూడిలో 'బాబుతో నేను'

ప్రజాశక్తి-మండపేట

రాయవరం మండలం, పసలపూడి గ్రామంలో "బాబుతో నేను" కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పార్టీ శ్రేణులతో కలసి క్లస్టర్-7లో యూనిట్ 31లో పర్యటించి ప్రతీ ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ అరాచక పాలనను ప్రజలకు తెలియజేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపికి మద్దతు ఇచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధిని దష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ టిడిపికి అండగా నిలబడాలని కోరారు. చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించిన వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు

చంద్రబాబు అరెస్ట్‌కు నిరసన

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు 'జగనాసుర దహనం' కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. టిడిపి శ్రేణులు కలసి "సైకో పోవాలి" అని రాసిన పత్రాలను మంటలో దహనం చేసి చంద్రబాబుకు మద్దతుగా 5 నిమిషాల పాటు నిరసన తెలియజేశారు. ఈ సంధర్బంగా నాలుగున్నరేళ్లుగా అరాచక, విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడి పీడ పోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.**కొత్తపేట** రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలి అంటూ పత్రంపై రాసి ఆ ప్రతులను కొత్తపేట టిడిపి నాయకులు గుబ్బల మూర్తి స్వగహం వద్ద తగలబెట్టారు. మూర్తి మాట్లాడుతూ చంద్రన్న పాలన రావాలి అని కోరారు. రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతోంది. దానిని అంతమొందించి, ప్రజాపాలన తెచ్చుకోవలసిన ఆవశ్యకత ప్రజలకు ఏర్పడిందన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. న్యాయం గెలిచి ఆయన నిజాయితీగా బయటపడాలనీ కోరారు. కార్యక్రమంలో గుబ్బల మూర్తి వారి కుమార్తెలతో పాటు జిల్లా టిడిపి లీగల్ సెల్ కార్యదర్శి గుబ్బల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయానికి రూ.1 లక్ష విరాళం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలో గల శివల కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయానికి విజయదశమి పురస్కరించుకుని గ్రామానికి చెందిన మార్ని గణేష్ రావు దంపతులు రూ1. లక్ష విరాళం అందజేశారు. తన తండ్రి మారినే పుల్లయ్య జ్ఞాపకార్థం ఈ మొత్తం అందజేసినట్లు ఆయన వివరించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ ఇతర పెద్దలకు ఈ మొత్తం అందజేశారు.



రూ.లక్ష నగదు అందజేస్తున్న దృశ్యం

వెంకన్నకు వెండి కవచం బహూకరణ

భూ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయానికి సుమారు 12 కేజీల వెండితో తయారుచేసిన కవచాన్ని బహూకరించినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు దీని విలువ రూ పది లక్షలు ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో మన్యం అబ్బాయి కుమారులు, యండురి వీర వెంకట సూర్య ప్రభాకర్, నేమాని శ్రీహర్రావు లక్ష్మీదేవి ఖండవిల్లి సాయి కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు చీకట్ల వెంకటరత్నం, ఇళ్ల రామారావు, బత్తుల ఏడుకొండలు, అల్లం వీర బ్రహ్మం, మోర్త శీను తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.10,116 విరాళం

ప్రజాశక్తి-అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని మంగళవారం రాజమహేంద్రవరానికి చెందిన జివివి.రమేష్ కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. స్వామి నిత్యాన్నదాన నిధికి రూ.10,116 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సతీష్ రాజు తెలిపారు వీరికి ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటం బహూకరించారు.



దాతలకు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న అర్చకులు



నినాదాలు చేస్తున్న అమ్మిరాజు తదితరులు

29 నంచి 'పివిఆర్' హైస్కూల్ వివాదంపై నిరవధిక దీక్ష

ప్రజాశక్తి-రామచంద్రపురం

రెండేళ్లుగా వివాదాస్పద మైన ద్రాక్షారామ పివిఆర్ హైస్కూల్ ఆస్తులపై యాజమాన్యం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ఈనెల 29 నుంచి మాగాపు అమ్మిరాజు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నట్లు ప్రకటించారు. పివిఆర్ హైస్కూల్, స్కూల్ గ్రౌండ్ అన్యాక్రాంతం చేసేందుకు యాజమాన్యం చేసిన ప్రయత్నాలు తిప్పుకొడుతూ న్యాయవాది వైసిపి రాష్ట్ర విభాగం నాయకులు మాగాపు అమ్మిరాజు ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగుతోంది. ద్రాక్షారామ హైస్కూల్‌కు దాతలిచ్చిన విరాళాలతో నిర్మించిన హైస్కూల్ భవనాలు, నాలుగు ఎకరాల ఖాళీ స్థలాన్ని పైడా జమిందార్ సత్యప్రసాద్ హైస్కూల్ మూసివేసి.. అవి సొంత ఆస్తులుగా పరిగణించి స్కూల్ గ్రౌండ్‌కు తాళం వేయడంతో వివాదం మొదలైంది. పిల్లలందరూ చదువుకునేందుకు రూ.కోట్ల విలువైన ఆస్తులను దాతలు అందజేయగా యాజమాన్యం సొంతఆస్తులుగా భావించి వాటిని స్వప్రయోజనానికి వాడుకునేందుకు కల్యాణ మండపాలు నిర్మించుకునేందుకు, అమ్ముకునేందుకు చేస్తున్న ప్రయత్నాలపై గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు అమ్మిరాజు ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగిస్తున్నారు. ఐదు నెలలుగా పిచ్చి మొక్కలతో ఉన్న గ్రౌండ్ అమ్మిరాజు శుభ్రం చేయించగా పైడా సత్యప్రసాద్, కుమారుడు ఫిర్యాదుతో అమ్మిరాజుతో పాటు మరో 13 మందిపై పోలీస్‌స్టేషన్లో సోమవారం కేసు నమోదు చేశారు. దీనిపై మంగళవారం అమ్మి రాజు మాట్లాడుతూ స్కూలు యాజమాన్యం అనుసరిస్తున్న వైఖరికి తప్పుడు కేసులు బనాయించినందుకు నిరసనగా ఈనెల 29 నుంచి నిరవధిక నిరాహార దీక్షలు ద్రాక్షారామ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల బోసుబొమ్మ సెంటర్ వద్ద కూర్చుంటానని దానికి అందరూ మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు.

కోరుమిల్లిలో 'జనచైతన్య యాత్ర'

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

పెద్ద కోరుమిల్లిలో మంగళవారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగుళ్ల లీలా కృష్ణ సతీమణి అనిత జన చైతన్య యాత్ర నిర్వహించారు. ముందుగా పల్లాలమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు. గ్రామంలో ఆమె ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ సిద్ధాంతాలను, యాత్ర ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆచంట సత్యనారాయణ, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో కేబుల్ ఆపరేటర్ మృతి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం-వేమగిరి కెనాల్ రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కేబుల్ ఆపరేటర్ శీలం సత్యనారాయణ(48) మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సత్యనారాయణ ధవళేశ్వరంలో బ్యారేజీ కాలనీ వద్ద కేబుల్ ఆపరేటర్‌గా ఉంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం విధుల్లో భాగంగా వేమగిరిలో కేబుల్ కనెక్షన్ ఇచ్చేందుకు ఉదయం 9 గంటల ప్రాంతంలో స్కూటర్‌పై బయలుదేరాడు. ఆయన బ్యారేజీ సమీపంలో చేపలమార్కెట్ చెంతకు చేరే సరికి అదుపుతప్పి పడిపోయాడు. ఈ సమయంలో రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న ఆర్‌టిసి బస్సు అతని తలపై నుంచి వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

విద్యుదాఘాతంతో వలస కూలీ మృతి

ప్రజాశక్తి-ఆలమూరు

విద్యుత్ షాక్‌కు గురై వలస కూలి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం జిలియాకిలిలోని ఫఖిరాలపాలా గ్రామానికి చెందిన ఆలీహల్దార్(41) మండలంలోని సందిపూడిలో కనకదుర్గ బ్రిక్స్ బట్టీలో వలస కూలీగా పని చేసుకుంటున్నాడు. యధావిధిగా సోమవారం వేకువజామున లేచి తన పనిని చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆలీ పడుగు నుంచి మట్టిని తీసుకుని వస్తూ పక్కనున్న విద్యుత్ లైట్ స్తంభాన్ని పట్టుకున్నాడు. అప్పటికే ఆ పోల్ షార్ట్ సర్క్యూట్‌తో ఉండటంతో విద్యుత్ షాక్‌కు గురై ఆలీ మృతి చెందాడు. ఈ మేరకు బట్టీలో కార్మికుడు తోరాటి సతీష్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీను నాయక్ తెలిపారు.

ఇద్దరిపై కేసుల నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

రెండు వర్గాలు ఒకరికొకరు కవ్వింపు చర్యలకు పాల్పడి కొట్టి గాయపరుచుకున్న సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ప్రకారం మండలంలోని పేరవరం గ్రామం ఎస్‌సి పేటకు చెందిన కొమ్మర సత్యచంద్ర పాండియన్, ములగలేటి ప్రభాకర్ రావు వర్గీయులు ఈనెల 23వ తేదీన మట్టి సమస్యపై ఇరు వర్గాలకు మాట మాట పెరిగి దుర్భాషలాడుకుని ఒకరిపై ఒకరు దాడి చేసుకుని గాయపరచుకున్నారు. ఈ నేపథ్యంలో కొమ్మరి సత్య పాండియన్, మొలగలేటి ప్రభాకర్ రావు ఇద్దరుకు గాయాలయ్యాయి. వీరిద్దరూ రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్నారు. ఇద్దరూ ఇచ్చిన ఫిర్యాదులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి వై.కిరణ్ కుమార్ తెలిపారు.



రోడ్ ప్రమాదంలో మృతి చెందిన మీసాల అరుణ

ట్రాక్టర్ ఢీ కొని అక్క మృతి.. చెల్లికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం ఎడిబి రోడ్డులో స్కూటర్‌పై వెళ్తున్న అక్కా చెల్లెళ్లను ట్రాక్టర్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అక్క అక్కడికక్కడే మృతి చెందగా, చెల్లెలు తీవ్ర గాయాలతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. రాజానగరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. రంగంపేట మండలం ఎస్‌సి రాజాపురం గ్రామానికి చెందిన మీసాల అరుణ(28) తన చెల్లెలు మీసాల శ్రీవిద్య ఇద్దరు స్కూటీ మోటారు సైకిల్ పై రాజమహేంద్రవరం ఇస్కాన్ గుడికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్నారు. రాజానగరం ఎడిబి రోడ్‌లో పుల్లల లోడుతో ట్రాక్టర్‌కు అదనంగా మరో ట్రక్‌ను తగిలించి వెళ్తుంది. ఇది ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి మీసాల అరుణ స్కూటీ మోటారు సైకిల్‌ను ఢీ కొట్టి ఆమె నడుంపై నుంచి ట్రాక్టర్ వెళ్లింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. స్కూటీపై వెనక కూర్చున్న చెల్లెలు శ్రీ విద్యకు తీవ్ర గాయాలయాలపాలయ్యింది. చికిత్స కోసం ఆమెను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీళ్ళ తండ్రి ఎస్‌టి రాజాపురంలో ప్రస్తుతం ఎంపిటిసిగా కొనసాగుతున్నారు. మతురాలకి ఇద్దరు చిన్న పిల్లలు, భర్త హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. గాయలపాలైన శ్రీవిద్య వాలంటీర్‌గా కొనసాగుతుంది. ఈ మేరకు ఎస్ఐ వై.సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాబోయేది టిడిపి,జనసేన ప్రభుత్వమే...

- ప్రజా సమస్యలపైనే ఉమ్మడి సమావేశంలో చర్చించాం
- నవంబర్ 1నుంచి ఉమ్మడి కార్యాచరణతో ప్రజల్లోకి వెళ్తాం...
- విలేకర్ల సమావేశంలో నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్



జెఎసి సమావేశానికి హాజరైన పవన్‌కళ్యాణ్, నారా లోకేష్ తదితరులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రానున్న 2024 ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు. రాజమహేంద్రవరం మంజీరా హోటల్‌లో టిడిపి-జనసేన జెఎసి తొలి సమావేశం అనంతరం వారు విలేకర్లతో మాట్లాడారు. తొలుత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ జెఎసి సమావేశంలో ఉమ్మడిప్రణాళికపై దృష్టి సారించామన్నారు. ప్రజలకు ముందు కావాల్సింది భద్రత, సంక్షేమం, అభివృద్ధి అని వాటిని అందించేందుకు కృషి చేస్తామన్నారు. పదవుల కోసం తర్వాత ఆలోచిస్తామన్నారు. రాష్ట్రానికి వైసిపి అనే తెగులు పట్టుకుందని, జనసేన-టిడిపి కలయికే ఈ తెగులుకు సరైన మందు అని అన్నారు. రేపల్లెలో అత్యంత దారుణంగా 14ఏళ్ల కుర్రాడిని చంపిన వ్యక్తికి కూడా బెయిల్ వచ్చిందని, చంద్రబాబుకు మాత్రం బెయిల్ రాకుండా ప్రభుత్వ అడ్డుకుంటుందన్నారు. రాష్ట్రంలో అరాచకానికి అడ్డుకట్ట వేయాలంటే జనసేన- టిడిపి ప్రభుత్వరం రావాలన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. అన్ని పార్టీలపైనా ప్రభుత్వం దాడ చేస్తుందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలనివ్వకూడదన్నదే తమ లక్ష్యమన్నారు. 2014లో అనుభవం ఉన్న నాయకుడు ఉండాలని భావించి టిడిపికి మద్దతు ఇచ్చామని, ఇప్పుడు వైసిపి అరాచకాలు, దోపిడీలు, దారుణాల నుంచి ప్రజలను రక్షించుకునేందుకు కలిసివచ్చామన్నారు. వైసిపి ప్రభుత్వం దోచుకోవడమే పనిగా పెట్టుకుందన్నారు. సిపిఎస్ విషయంలో ఉద్యోగులను మోసం చేసిందన్నారు. ఉమ్మడి మేనిఫెస్టోపై దాదాపు 3గంటల పాటు చర్చించామన్నారు. సీనియర్ నేతలు యనమల, మనోహర్ వంటివారితో లోతైన చర్చలు జరిపామన్నారు. 2024లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత రాజమండ్రిలో విజయోత్సవ సభ జరగాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు.

అనంతరం లోకేష్ మాట్లాడారు. జెఎసి తొలి సమావేశంలో వందరోజుల కార్యాచరణపై చర్చించామని తెలిపారు. ఈనెల 29,30,31 తేదీల్లో టిడిపి-జనసేన నాయకులతో జిల్లా స్థాయిల్లో ఉమ్మడి సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించుకొని నవంబర్ 1నుంచి డోర్ టు డోర్ ప్రచారం ప్రారంభించాలని నిర్ణయించుకున్నామన్నారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో సామాజిక అన్యాయం జరుగుతోంది. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలపై పెద్దఎత్తున దాడులు జరుగుతున్నాయన్నారు. తన అక్కను వేధిస్తున్న వాడిని ప్రశ్నించినందుకు అమర్నాథ్‌గౌడ్ అనే కుర్రాడిని వైసిపి నాయకుడు కొడుకు పెట్రోలు పోసి తగులబెట్టాడన్నారు. బిసి సంక్షేమ పథకాలు రద్దు చేయడంతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 10శాతం రిజర్వేషన్‌ను వైసిపి ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. ఎందరో దళితులను వెంటాడి చంపారన్నారు. దళితులకు రావాల్సిన 27సంక్షేమ పథకాలు కూడా ఈ ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. వైసిపి నేతల వేధింపులతో నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుందన్నారు. పలమనేరులో మిస్బా అనే బాలిక ఆత్మహత్య చేసుకుందన్నారు. ఈ ప్రభుత్వం చేతగానితనం వల్ల సాగునీటి ప్రాజెక్టులు గాలికొదిలేసిందన్నారు. గత నాలుగున్నరేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. 2.3 లక్షల పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి, నేటికీ ఒక్క పోస్టుకూడా భర్తీ చేయలేదన్నారు. ఉద్యోగాలు, ఉపాధి లేక యువత వలస వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. ప్రజా సమస్యలపై పోరాడిన వారిపై కేసులు పెడుతున్నారన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా వేధిస్తున్నారని తెలిపారు. ఏ తప్పు చేయని చంద్రబాబను 45రోజులుగా జైల్లో పెట్టారన్నారు. ప్రజల తరపున పోరాడటానికి, సమస్యల పరిష్కారానికే టిడిపి-జనసేన జెఎసి ఏర్పాటైందన్నారు. ఇది ఒక చారిత్రాత్మక కలయికేనన్నారు. ఎపికి మంచిరోజులు తీసుకొచ్చే బాధ్యతను తాము తీసుకుంటామన్నారు. ఈనెల 26న తుది ఓటరు లిస్టు అనంతరం ఇంటింటికీ వెళ్లి పరిశీలిస్తామని తెలిపారు. అప్పులు చేసి సంక్షేమం చేయడం కాదు, అభివృద్ధి చేసి సంక్షేమం చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో టిడిపి, జనసేన నాయకులు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

విజయ్‌భాస్కర్‌కు శిఖామణి పురస్కారం

ప్రజాశక్తి - యానాం

కవిసంధ్య ప్రతి ఏటా సాహిత్యంలో జీవన సాఫల్య కృషికి ఇచ్చే 'శిఖామణి' సాహితీ పురస్కారం-2023 ప్రముఖ నాటక రచయిత, కేంద్ర సంగీత నాటక అకాడెమీ అవార్డు గ్రహీత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు డా.దీర్ఘాశి విజయ్‌భాస్కర్ ఎంపిక అయ్యారు. కవిత్వంలో యువకవులకు ఇచ్చే 'శిఖామణి యువపురస్కారం-2023'కు ప్రముఖ యువకవి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తాడేపల్లిగూడెం, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ సుంకర గోపాల్ ఎంపిక అయ్యారు. ఈ మేరకు అవార్డు గ్రహీతలకు అక్టోబర్ 29 సాయంత్రం 5 గంటలకు విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో బేతవోలు రామబ్రహ్మం అధ్యక్షతన జరిగే సభలో పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. అలాగే కవిసంధ్య ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన వివిధ రంగాలకు చెందిన రాచకొండ నరసింహాశర్మ, విజయచంద్ర, పేరి రవికుమార్, జిఎస్.చలం, సిహెచ్.రామ్, గుండాన జోగారావు, పి.అమరజ్యోతి, సిరికి స్వామినాయుడు, మల్లిపురం జగదీష్, డాక్టర్ బండి సత్యనారాయణ, డివి.సూర్యారావు, డాక్టర్ ఎల్‌కె.సుధాకర్, డాక్టర్ చప్ప సూర్యనారాయణ, మాధవీ సనారా, మధునా మూర్తిలకు అందించనున్నారు. ఈ సభలో కవిసంధ్య సంపాదకులు, ప్రముఖ కవి డాక్టర్ శిఖామణితో పాటు పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, యానాం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి తదితర ప్రముఖులు పాల్గొనున్నారు. ఈ పురస్కార కమిటీకి అధ్యక్షులుగా యానాంకు చెందిన ప్రముఖ కవి, కథకుడు దాట్ల దేవదానంరాజు వ్యవహరించానున్నారు

డిపార్ట్‌మెంటల్ టెస్ట్ వాయిదా

అప్పర్ డివిజినల్ క్లర్క్‌కు ఈ నెల 29న నిర్వహించాల్సిన డిపార్ట్‌మెంటల్ పోటీ పరీక్షను డిసెంబర్ 3కు వాయిదా వేసినట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ శాఖ కార్యదర్శి వి. జయశంకర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ మార్పును గమనించాలని ఆయన కోరారు.

1న జాతీయ జెండాను ఎగురవేయాలి

యానాంలో నవంబర్ 1వ తేదీన పుదుచ్చేరి లిబరేషన్ డే సందర్భంగా పుదుచ్చేరి, మాహే, కారేకల్, యానాం రీజియన్లలోని అన్ని పాఠశాలల్లోనూ జాతీయ జెండాను ఎగురవేయాలని పుదుచ్చేరి విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ మునిస్వామి ఉత్తర్వులు జారీ చేశారు. పుదుచ్చేరి విముక్తి దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించాలని కోరారు.

ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

జిల్లా అధ్యక్షునిగా నవీన్‌రాజ్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్

ప్రజాశక్తి - కాకినాడ



నవీన్‌రాజ్



ఎం.లక్ష్మణ్

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(ఎపిడబ్ల్యూజెఎఫ్) కాకినాడ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా అధ్యక్షునిగా వాతాడ నవీన్ రాజ్, కార్యదర్శిగా ముమ్మిడి లక్ష్మణ్, కోశాధికారిగా ఎమ్‌డి.అధికార్ ఎన్నికయ్యారు. ఫెడరేషన్ కాకినాడ జిల్లా తొలి మహాసభ ఆదివారం కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో రాష్ట్ర నాయకుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా గత కార్యక్రమాల సమీక్ష, భవిష్యత్ కర్తవ్యాలపై చర్చించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణను రూపొందించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా సిహెచ్‌వివి.సత్యనారాయణ, మీడియా సెక్రెటరీగా పుర్రె త్రినాథ్, లీగల్ అడ్వయిజర్‌గా టి.పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులుగా నాయుడు, జి.శోభన్‌బాబు, ఎంవి.రమణ, వీధి గోపీనాథ్, బి.లోవరాజు, ఆనంద్, బి.సురేష్, సహాయ కార్య దర్శులుగా రామకృష్ణ, సురేంద్ర, అలమండ ప్రసాద్, ఎస్.మాధవ్, కె.సత్య, జి.మల్లేశ్వరరావు ఎన్నికయ్యారు. అలాగే సభ్యులుగా అశోక్, కె.రాంబాబు, వి.స్టాలిన్, నానాజీ, బి.తాతాజీ, హసేన్, మదన్, ఎ.ప్రసాద్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

జగన్ పాలనకు అండగా నిలవండి

ప్రజాశక్తి - బిక్కవోలు

సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు ప్రజలు అండగా నిలవాలని ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కోరారు. బిక్కవోలు, మెళ్ళూరు, కాపవరం గ్రామాల్లో రూ.45 లక్షల వ్యవయంతో నిర్మించే కళావేదికలకు ఎంఎల్ఎ మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంపి నిధులతో కళావేదికలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. అలాగే సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజల వద్దకు పాలన తెచ్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. నిరంతరం సంక్షేమం, అభివృద్ధిని చేపడుతూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న సిఎంపై ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తూ అబాసుపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇటువంటి కుట్రలను వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి జగన్‌ను సిఎంను చేసుకునేందుకు సిద్ధం కావాలన్నారు.

వైసిపిలో బిసి నాయకుల చేరిక

రాజమహేంద్రవరం రూరల్ : ధవళేశ్వరం ఎర్రకొండ క్వారీ కాలువ సెంటర్‌కు చెందిన 10 మంది బిసి నాయకులు వైసిపి రూరల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ సమక్షంలో వైసిపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి చందన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పాలిక శ్రీను, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పెయ్యల రాజేష్, తలారి వరప్రసాద్, బిసి నాయకులు బిఎస్ఎస్.మూర్తి, బి. కష్ణమౌలి, పెద్దపాటి సత్యనారాయణ, గన్నవరపు పోసిబాబు, బివి.కుమార్, వి.పణి కుమార్, ప్రకృతి. శ్రీనివాస్, డి.కష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జగనాసుర దహనం

ఉండ్రాజవరం : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి పిలుపుమేరకు మండలంలోని గ్రామ గ్రామాన మనం చేద్దాం జగనాసుర దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైకో పోవాలి అంటూ రాసిన ప్లకార్డులను మంటలో వేసి దహనం చేశారు. వెలగదుర్రులో జరిగిన ఈ కార్యక్రమంలో నిడదవోలు మాజీ ఎంఎల్ఎ, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు. ఆయన స్వయంగా ప్లకార్డులను మంటలో వేసి జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన అంతమొందించేంత వరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.



రాజీవ్ గృహకల్ప కాలనీలో సంచరిస్తున్న కుక్కలు

గ్రామ సింహాల స్వైరవిహారం

- బెంబేలెత్తిపోతున్న ప్రజలు
- గుంపులు గుంపులుగా సంచారం
- చర్యలు తీసుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి-మండపేట

పట్టణ, గ్రామీణల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తుండటంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. రోడ్డు మీద నడవాలంటే భయపడిపోతున్నారు. ఇటీవల కాలంలో కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి.

దాడి చేస్తుండటంతో..

పదుల సంఖ్యలో గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ వాహనాదారులు, పాదచారులను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. ద్విచక్రవాహనాల వెనుక పరిగెత్తి వారిపై దాడి చేస్తున్నాయి. దీంతో వాటిని తప్పించుకొనే నేపథ్యంలో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పలు వీధులలో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో ఎప్పుడు ఎవరి మీద దాడి చేస్తాయోనన్న ప్రజలు భయంతో వణికిపోతున్నారు. సుమారు 10 నుంచి 20 కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ విద్యార్థులకు, బాటసారులపై దాడి చేస్తున్నాయి. గతంలో కుక్కల దాడిలో చిన్నారి ఒకరు ప్రాణాలు కోల్పోవడం, పలువురు వీటి దాడిలో గాయపడిన సంఘటనలు ఉన్నాయి. కొన్ని కుక్కలు లపిచ్చి పట్టి తిరుగుతున్నాయని అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా రాత్రి సమయాల్లో ఇవి అరుస్తుండటంతో తీవ్ర భయాందోళన చెందుతున్నామని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని కాలనీల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించకుంటే వీటి దాడికి మరి కొంతమంది గాయలపాలు కాకా తప్పదని ప్రజలు అంటున్నారు. కనీసం కుక్కల సంతానోత్పత్తిని అరికట్టి, వాటి సంఖ్యను తగ్గించే చర్యలు చేపట్టాలని నాయకులను, అధికారులను ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - పెరవలి

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం పెనుమంచిలి గ్రామానికి చెందిన నక్క మహేష్(18) నక్క విజయ్(35) స్వగ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై ఆసుపత్రికి వెళ్తుండగా పెరవలి సెంటర్‌లో ఇసుక ర్యాంప్ నుంచి జాతీయ రహదారి మీదికి వస్తున్న ఇసుక లారీని వెనుక వైపు నుంచి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ఉన్న ఇద్దరు గాయాలపాలయ్యారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం..సూర్య భగవాన్ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో రెండిళ్లు దగ్ధం

ప్రజాశక్తి - దేవరపల్లి

మండలంలోని దుద్దుకూరు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల రెండు పూరిల్లు దగ్ధమైన సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు మరియు రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. దుద్దుకూరు గ్రామంలో మంగిన రామలక్ష్మి, కాంద్రకోట సోమరాజుకు చెందిన ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ ప్రమాదం జరగడం వల్ల ఇంట్లో ఉన్న నగదు, ముఖ్యమైన పత్రాలు, గృహపకరణాలు, దుస్తులు పూర్తిగా కాలి బూడిద అయ్యాయని సుమారు రూ.10 లక్షల రూపాయల వరకు నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. ఈ ప్రమాదం వలన రెండు కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలారు. ప్రభుత్వం స్పందించి తమకు జరిగిన నష్టానికి సహాయం అందించాలని కోరారు.

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, కానూరుఅగ్రహారం గ్రామానికి చెందిన పెన్నాడ దానయ్య పాస్‌పోర్టు నెంబరు **L9636535** తో పెరవలి వెళుతుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్: పెన్నాడ దానయ్య
S/o. నాగేశ్వరరావు,
హౌస్ నెంబర్ NP-1-81,
రామారావు కాలనీ,
కానూరుఅగ్రహారం గ్రామం
పెరవలి మండలం, తూ॥గో॥జిల్లా-534329
సెల్: 8019699449

వేలం ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ వారి సముఖమునకు

EP No.96/2017 in OS No.9/2014

డి. హెచ్. ఆర్: విరోధుల రాజ్ కుమార్
జె. డి. ఆర్: ఆకుల సత్తిబాబు

పై నెంబరు డిక్రీ బాకీకి J.Dr తాలూకు యీ దిగువ షెడ్యూల్ ఆస్తిని పై కోర్ట్ వారి ఎదుట ది.14-11-2023 తేది ఉదయం గం॥ 10-30 లు లగాయితు వేలం కాబడును. కావలసిన వారు పాడుకోవచ్చును. మిగతా వివరములు పై కోర్ట్ వారి నజారత్ ఆఫీస్ నందు తెలియచేయబడును.

షెడ్యూల్

తూర్పుగోదావరి (ప్రస్తుతంలో కాకినాడ జిల్లా) జిల్లా పెద్దాపురం సబ్ రిజిస్టర్‌లో చేరిన పెద్దాపురం మండలం, పెద్దాపురం గ్రామం తాలుకు S.No.223/2 లో య.1-00 సెంట్లు లేక 0.404 హెక్టర్‌ల పల్లం భూమి ఈస్మెంట్ హక్కులతో గల ఆస్తికి హద్దులు:
తూర్పు: దున్న అచ్చిరాజు భూమి. **దక్షిణం:** కీలు అన్నవరం భూమి మరియు బొమ్మల గుడి మాన్యం. **పడమర:** బొంగు నాగేశ్వర రావు భూమి. **ఉత్తరం:** బుదత రాజ కామేశ్వరి భూమి కొంత మరియు దున్న అచ్చిరాజు భూమి కొంత.
డి. హెచ్. ఆర్ కిమ్మత్తు: *Rs. 3,00,000/-*
అమీనా కిమ్మత్తు: *Rs. 8,00,000/-*
గమనిక: కోర్ట్ వారు EA No.573/18 లో జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం తనఖా దస్తావేజు 2679/2013 తనఖా బాకీ లోబరచి వేలం కాబడునని గమనించగలరు.

డి. హెచ్. ఆర్ తరపున అడ్వకేట్
చావలి కృష్ణారావు, అడ్వకేట్,
D.No.9-1-32, ప్లీడర్ల వీధి, పెద్దాపురం

జనరల్ నోటీసు

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, పిఠాపురం, కాకినాడ జిల్లా

ఐ.పి. నెం. 9/2023

Between:
కుక్కా కృష్ణ -పిటిషనర్
అండ్
వుద్దుగుల నాగ వీరలక్ష్మి అండ్ అదర్స్ -రెస్పాండెంట్స్

1. వుద్దుగుల నాగ వీరలక్ష్మి, D/o. సత్యనారాయణ, 45 సం॥లు, నర్సు, వినాయకుని గుడి వద్ద, మొదటి అపార్టమెంట్, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
2. సూరంపూడి రమణ, S/o. సత్యనారాయణ, 30 సం॥లు, పెయింటర్, గోరస గ్రామం, ఉప్పాడ, కొత్తపల్లి మండలం, కాకినాడ జిల్లా.
3. పిల్లా లక్ష్మి, W/o. రమణమూర్తి, 40 సం॥లు, గృహిణి, వినాయకుని గుడి ఎదురు వీధి, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
4. పిల్లా రమణమూర్తి, S/o. లక్ష్మణ్‌రావు, 45 సం॥లు, వినాయకుని గుడి ఎదురు వీధి, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
5. పెంకె శ్రీలక్ష్మి దేవి, W/o. శేఖర్, 35 సం॥లు, బ్యూటీపార్లర్ టెక్నీషియన్, వాటర్ ప్లాంట్ వెనుక, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
6. చిక్కాల రాజేష్, S/o. (లేటు) సుబ్రహ్మణ్యం, 25 సం॥లు, AC సెలూన్, బొజ్జావారి తోట, పిఠాపురం, కాకినాడ జిల్లా.
7. కోలా సత్యవతి, W/o. (లేటు) సత్యనారాయణ, 38 సం॥లు, గృహిణి, వాటర్ ప్లాంట్ వెనుక, మూడవ వీధి, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
8. సిగటాపు నానాజీ, S/o. సత్యనారాయణ, 35 సం॥లు, పండ్ల వ్యాపారం, డయిరీ ఫార్మ్ సెంటర్, కాకినాడ, కాకినాడ జిల్లా.
9. రాజనాల నిర్మల, W/o. శరత్, 35 సం॥లు, పండ్ల వ్యాపారం, డయిరీ ఫార్మ్ సెంటర్, కాకినాడ, కాకినాడ జిల్లా.
10. కుండల వరలక్ష్మి, D/o. బ్రహ్మాజీ, 30 సం॥లు, గృహిణి, మూడవ వీధి, పశువుల ఆసుపత్రి మార్గం, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
11. గెద్దం శివ, S/o. బ్రహ్మాజీ, 25 సం॥లు, వాటర్ ప్లాంట్ రోడ్, మూడవ వీధి, పశువుల ఆసుపత్రి మార్గం, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
12. వెలిశెట్టి లోవకుమారి, W/o. (లేటు) చంద్రశేఖర్, 30 సం॥లు, గృహిణి, వినాయకుని గుడి వీధి, తిమ్మాపురం, కాకినాడ రూరల్, కాకినాడ జిల్లా.
13. నాళం సత్యవతి, W/o. (లేటు) సత్యనారాయణ, 40 సం॥లు, గృహిణి, తూర్ల కంపెనీ దగ్గర, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
14. కొండా లక్ష్మి, W/o. సత్యనారాయణ, 30 సం॥లు, గృహిణి, వెంకటేశ్వరస్వామి గుడి రోడ్, టౌన్ పోలీసు స్టేషన్ ఎదురుగా, పిఠాపురం, కాకినాడ జిల్లా.
15. తుంపాల హైమ, W/o. వెంకటేశ్వరులు, 35 సం॥లు, గృహిణి, పశువుల ఆసుపత్రి మార్గం, ఆంజనేయస్వామి గుడి వద్ద, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
16. కోన దుర్గ @ సత్య, W/o. రాజు, 40 సం॥లు, అపార్ట్‌మెంట్ రోడ్, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
17. అల్లి ఆదిలక్ష్మి, W/o. అప్పారావు, 45 సం॥లు, కత్తులగూడెం, మర్రిచెట్టు వద్ద, పిఠాపురం, కాకినాడ జిల్లా.
18. రాయిదేవ స్వామి, S/o. రాజు బాబు, 40 సం॥లు, రాపర్తి గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.
19. అనసూరి అభిషేక్, S/o. శ్రీను, 25 సం॥లు, జెసిబి ఆపరేటర్, గోర్స గ్రామం, ఉ.కొత్తపల్లి మండలం, కాకినాడ జిల్లా.
20. పేరూరి శ్రీనివాస్, S/o. వీర్రాజు, 30 సం॥లు, చెరువు దగ్గర, చిత్రాడ గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.
21. చింతాకుల కుమార్, S/o. శివ, 30 సం॥లు, మెకానిక్, స్టూవర్ట్‌పేట, పిఠాపురం, కాకినాడ జిల్లా.
22. చింతాకుల సతీష్, S/o. శివ, 32 సం॥లు, హోటల్, ఆర్.ఆర్.పార్కు వద్ద, చిట్టిబాబు గారి సిమెంట్ షాప్ ఎదురుగా, పిఠాపురం, కాకినాడ జిల్లా.
23. గింజాల లోవరాజు, S/o. (లేటు) తాతారావు, 45 సం॥లు, చెరువు దగ్గర, వినాయకుని గుడి వద్ద, చిత్రాడ గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.
24. గంపల పండు, S/o. సత్యనారాయణ, 25 సం॥లు, కొడవలి గ్రామం, గొల్లప్రోలు మండలం, కాకినాడ జిల్లా.
25. చల్లా భవాని, W/o. నాగేశ్వరరావు, 40 సం॥లు, గృహిణి, పశువుల ఆసుపత్రి రోడ్, వాటర్ ప్లాంట్ వెనుక, మూడవ వీధి, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
26. బుద్దాల మాధవి, W/o. సత్యనారాయణ 40 సం॥లు, గృహిణి, వాటర్ ప్లాంట్ వెనుక, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
27. తోట సీతమ్మ, W/o. (లేటు) లక్ష్మణరావు, 55 సం॥లు, గృహిణి, పశువుల ఆసుపత్రి రోడ్, వాటర్ ప్లాంట్ వెనుక, మూడవ వీధి, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
28. సిగటాపు వరప్రసాద్, S/o. వెంకటరమణ, 40 సం॥లు, పండ్ల వ్యాపారం, డయిరీ ఫార్మ్ సెంటర్, కాకినాడ, కాకినాడ జిల్లా.
29. నడికట్టు మణి, W/o. రాజు, 40 సం॥లు, ప్రయివేటు ఎంప్లాయ్, రాంబాబు షాప్ వీధి, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
30. ఇరుసుమిల్లి వెంకటలక్ష్మి, W/o. శ్రీను, 35 సం॥లు, అపార్ట్‌మెంట్ రోడ్, పాత వినాయక గుడి వద్ద, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
31. కోసూరి శ్రీను, S/o. వీరభద్రం, 25 సం॥లు, అయ్యప్పస్వామి గుడి వద్ద, రామ టాకీసు ఏరియా, పిఠాపురం, కాకినాడ జిల్లా.
32. రాయి నారాయణరావు, S/o. సోమేశ్వరరావు, 40 సం॥లు, వినాయక గుడి వెనుక, గొంచాల గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా.
33. సుందరపు రామలక్ష్మి, W/o. రాంబాబు, 45 సం॥లు, ప్రయివేటు ఎంప్లాయ్, ఇ.బి.సి.కాలనీ, గొల్లప్రోలు, గొల్లప్రోలు మండలం, కాకినాడ జిల్లా.
34. కోలా రవి, S/o. వెంకటరమణ, 25 సం॥లు, అపార్ట్‌మెంట్ రోడ్, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
35. సర్వేపల్లి లక్ష్మి, W/o. సాంబయ్య, గృహిణి, 40 సం॥లు, అపార్ట్‌మెంట్ వెనుక, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
36. ఈగల మంగమ్మ, W/o. (లేటు) వీర్రాజు, గృహిణి, 45 సం॥లు, పశువుల ఆసుపత్రి వద్ద, వినాయకుని గుడి వెనుక, జగ్గయ్య చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.
37. రామిరెడ్డి భాస్కర్, S/o. సత్యనారాయణ, ప్రయివేటు ఎంప్లాయ్, 30 సం॥లు, టౌన్ పోలీసు స్టేషన్ ఎదురుగా, పిఠాపురం, కాకినాడ జిల్లా.

పై నెంబరు పిటీషనులో పిటీషనర్ అయిన కుక్కా కృష్ణ రెస్పాండెంట్స్ అయిన వుద్దుగుల నాగ వీరలక్ష్మి మరియు పై నుదహరించిన 36 మందిపై Insolvency Petition ను పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు పిటీషన్ పై శ్రీ కోర్టు వారు పైన ఉదహరించిన రెస్పాండెంట్స్ హాజరు నిమిత్తం **ది. 30-10-2023వ తేదీకు వాయిదా వేసియున్నారు.** సదరు రెస్పాండెంట్స్ ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్నచో వారు వాయిదా రోజున శ్రీ కోర్టు వారి ఎదుట **ఉదయం గం॥ 10.30 లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ అభ్యంతరములు తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 30-10-2023

బంగారు రామకృష్ణ, న్యాయవాది
పిఠాపురం, సెల్: 9553454911